తప్పులు లేకుండా సర్వే చేయాలి

అదనపు కలెక్టర్ ఖీమ్యానాయక్

వేములవాడ రూరల్, అక్టోబర్ 5 : కుటుంబ డిజిటల్ సర్వేలో ఎలాంటి తప్పులు లేకుండా చూడాలని జిల్లా అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ పేర్కొన్నారు. శనివారం వేములవాడ రూరల్ మండలం బొల్లారం గ్రామంలో జరుగుతున్న కుటుంబ డిజిటల్ సర్వేను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బొల్లారం గ్రామాన్ని పైలేట్ గ్రామంగా తీసుకొని కుటుంబ డిజిటల్ సర్వే చేస్తున్నామని, ప్రతి ఇంటిలో కుటుంబసభ్యుల వివరాలను పూర్తిస్థాయిలో పొందపరుస్తున్నామన్నారు. తప్పులు లేకుండా సర్వే చేసి నమోదు చేయాలన్నారు. ప్రతి ఇంటికి తిరుగుతూ పూర్తి సమాచారం సేకరించాలని సూచించారు. అనంతరం గ్రామంలో సర్వేను పరిశీలించారు. ఆయన వెంట ఆర్డీవో రాజేశ్వర్, తహసీల్దార్ సుజాత, ఎంపీడీవో శ్రీనివాస్ పాల్గొన్నారు.

బొల్లారంలో డిజిటల్ సర్వేను పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్ ఖీమ్యానాయక్

కోడెల సంరక్షణపై ప్రత్యేక దృష్టి పెట్టాలి

గోశాల ఎదుట బైఠాయించిన బీజేపీ నాయకులు,కార్యకర్తలు

వేములవాడ టౌన్, అక్టోబర్ 5 : రాజన్న కోడెల సంరక్షణపై ప్రత్యేక దృష్టి పెట్టాలని బీజేపీ పట్టణాధ్యక్షుడు రేగుల సంతోష్‌బాబు సూచించారు. శుక్రవారం రాజన్న ఆలయానికి సంబంధించిన 3 కోడెలు మృత్యువాత పడడం వాటిని ఎవరికీ తెలియకుండా ఖననం చేయడంపై బీజేపీ నాయకులు తిప్పాపురం గోశాల ఎదుట ధర్నా చేశారు. అంతకు ముందు గోశాలలో నాయకులతో కలిసి గోవుల, కోడెల పరిస్థితిని పరిశీలించారు. అధికారులతో పాటు ప్రభుత్వ పనితీరును వ్యతిరేకిస్తూ గోశాల ఎదుట నిరసన తెలిపారు. గోశాలలో దాదాపు రెండు గంటలపాటు బైఠాయించిన ప్పటికినీ ఆలయ అధికారుల నుంచి ఎలాంటి స్పందన లేకపోవడంతో అధికారుల నిర్లక్ష్యానికి అద్దం పట్టినట్లుగా ఉందని సంతోష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ పట్టణాధ్యక్షుడు రేగుల సంతోష్ బాబు, పిన్నింటి హన్మాండ్లు, అక్కపెల్లి వివేక్‌రెడ్డి, రేగుల రాజ్‌కుమార్, నామాల శేఖర్, మెరుగు లక్ష్మణ్, కొరేపు నరేశ్, మామిండ్ల లక్ష్మీరాజం, సగ్గు రాహుల్, రేగుల శ్రీకాంత్, మైలారం శ్రీనివాస్, నర్సయ్య, నాగుల మోక్షిత్ పాల్గొన్నారు.

వేములవాడ : కోర్టు ఆవరణలో బతుకమ్మ వేడుకలు జరుపుకొంటున్న బార్ అసోసియేషన్ సభ్యులు

వేములవాడ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ..

ఘనంగా బతుకమ్మ సంబురాలు

ఆడిపాడిన అధికారులు, యువతులు

వేములవాడ : ఓంకారేశ్వర్‌లో బతుకమ్మను నిమజ్జనానికి తీసుకెళ్తున్న అర్చక కుటుంబసభ్యులు

వేములవాడ, అక్టోబర్ 5: వేములవాడ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శనివారం బతుకమ్మ సంబరాలు నిర్వహించారు. కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో మహిళా అధ్యాపకులు, విద్యార్థునులు కలిసి బతుకమ్మలను పేర్చి కళాశాల ఆవరణలో బతుకమ్మ ఆడారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ సీహెచ్ శరత్ కుమార్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి వీ అంజయ్య, అధ్యాపకులు శేఖర్, మహేందర్, జయభారత్ రెడ్డి, గోపి, మహేందర్ రెడ్డి, సంతోష్, రవీందర్, దేవయ్య, అశోక్, శ్రీనివాసరావు, మంగమ్మ, లత, అరుణ, స్వప్న, జ్యోతి, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

వేములవాడ కోర్టు ఆవరణలో..

వేములవాడ కోర్టు ఆవరణలో బతుకమ్మ వేడుకలు బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. వేములవాడ కోర్టు న్యాయమూర్తి జ్యోతిర్మయి, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు గుడిసె సదానందం, ఏజీపీ పొత్తూరి అనిల్, సీనియర్ న్యాయవాదులు కిశోర్‌రావు, బొడ్డు ప్రశాంత్, నాగుల సంపత్, నేదూరి అభిలాష్, అనిల్, మహిళా న్యాయవాదులు అన్నపూర్ణ పాల్గొన్నారు.

కృష్ణవేణి టాలెంట్ స్కూల్‌లో..

రుద్రంగి: మండల కేంద్రంలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్‌లో బతుకమ్మ పండుగ సంబురాలను ఉపాధ్యాయులు, విద్యార్థులు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ హరినాథ్ రాజు, కరస్పాండెంట్ ఎలిగేటి నరేశ్, పాఠశాల డైరెక్టర్లు తిపిరెడ్డి వెంకట్‌రెడ్డి, ఎర్రం గంగనర్సయ్య, పడాల సురేశ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, పాల్గొన్నారు.

రాచర్ల జూనియర్ కళాశాలలో..

ఎల్లారెడ్డిపేట: బొప్పాపూర్ రాచర్ల జూనియర్ కళాశాలలో బతుకమ్మ సంబురాలను ఘనంగా జరిపారు. విద్యార్థులు బతుకమ్మలను అందంగా ముస్తాబు చేసి, కళాశాల ఆవరణలో బతుకమ్మ ఆటలు ఆడారు. ప్రిన్సిపాల్, అధ్యాపకులు పాల్గొన్నారు.

కృష్ణవేణి స్కూల్‌లో బతుకమ్మలతో విద్యార్థులు

ఓంకారేశ్వర్‌లో తెలంగాణ బతుకమ్మ

వేములవాడ: వేములవాడకు చెందిన అనువంశిక అర్చక కుటుంబ సభ్యులు మధ్యభారత తీర్థయాత్రలకు వెళ్లిన నేపథ్యంలో మధ్యప్రదేశ్ రాష్ట్రంలోని ప్రసిద్ధ జ్యోతిర్లింగ క్షేత్రం అయిన ఓంకారేశ్వర్‌లో బతుకమ్మ సంబురాలు జరుపుకున్నారు. అనంతరం అనువంశిక అర్చక కుటుంబసభ్యులు స్థానిక మహిళలతో కలిసి బతుకమ్మ ఆటపాటలతో బతుకమ్మను ఆడి నర్మదా నదిలో నిమజ్జనం చేశారు. ఇక్కడ అర్చక కుటుంబ సభ్యులు ఉపాధ్యాయుల కరుణచంద్రశేఖర్, ఉపాధ్యాయుల పద్మచంద్రమోహన్, స్థానిక మహిళలు

బర్రె దొంగ అరెస్ట్

కోనరావుపేట, అక్టోబర్ 5: మండలంలోని బావుసాయిపేట గ్రామ పరిధిలోని రామన్నపల్లెకు చెందిన గాడి రాజయ్య అనే రైతు తన బర్రెను గుర్తు తెలియని వ్యక్తులు దొంగలించగా సదరు వ్యక్తిని అరెస్ట్ చేసినట్లు సమాచారం.. వివరాల్లోకి వెళితే.. గ్రామానికి చెందిన రాజయ్య రోజు మాదిరిగా తన వ్యవసాయ క్షేత్రంలో బర్రెను కట్టివేసి ఉంచాడు. ఈక్రమంలో ఉదయం వ్యవసాయ క్షేత్రానికి వెళ్లి చూసేసరికి బర్రెను గుర్తుతెలియని వ్యక్తులు దొంగలించారు. దీంతో రాజయ్య తన బర్రెను దొంగలించారని స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా, పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ మేరకు సీసీ కెమెరాల ఆధారంగా బర్రెను దొంగలించిన వ్యక్తులను గుర్తించి అరెస్ట్ చేసినట్లు సమాచారం. సదరు వ్యక్తి నిజామాబాద్ జిల్లాకు బింగల్‌కు చెందిన వారిగా గుర్తించి పోలీస్‌స్టేషన్‌లో ఉంచారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED
WANTED
★త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. 9160900024 / 9640400073.
NT-331783-All
DASARA OFFER
★Invest 15 Lakhs and get Monthly Income 10,000/- for more details Contact: Dr. Financial Consultants. 8106826332, 9391665516.
NT-333073
JYOTHI COLLEGE OF EDUCATION
(V) Thadoor, (M) Thangallapalli, (D) Rajannasircilla
Category-B (Managment Seats available)
Cell: 9491472549, 9966494046, 9490865347
WANTED PLOTS
★హైదరాబాద్, హయత్ నగర్, పెద్ద అంబర్‌పేట్, కోహెడ, పసుమాముల, అబ్దుల్లాపూర్‌మెట్, బాటసింగారం, శ్రీమిత్ర, జనవైతన్య, గ్రీన్‌సిటీ, మౌంట్ ఒపేరా, సింగరేణికాలనీలో ప్లాట్లు కొనబడును. No Broakers. 9553973999 / 6303049720.
NT-336725-All
LOST
తేది: 01-10-2024, మంగళవారం రోజున సుల్తానాబాద్ నుండి పెద్దపల్లికి వెళ్తుండగా మార్గమధ్యంలో నా యొక్క ఒరిజినల్ లింక్ డాక్యుమెంట్ నెం: 1099/2011 పోయినది. దొరికిన వారు సంప్రదించండి:
పేరం సుజాత W/o. బాబురావు. సెల్: 94934 67653.
గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.
Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 9182 777 571
9182 777 189

మాట్లాడుతున్న ఎమ్మార్పీఎస్ జిల్లా కన్వీనర్ ఎలగందుల భిక్షపతి

మాట తప్పి మాదిగలను సీఎం మోసం చేసిండు

కోనరావుపేట, అక్టోబర్ 5: మాట తప్పి మాదిగలను సీఎం రేవంతరెడ్డి మోసం చేశారని ఎమ్మార్పీఎస్ జిల్లా కన్వీనర్ ఎలగందుల భిక్షపతి ఎద్దేవ చేశారు. మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించి మాట్లాడారు. ఎస్సీ వర్గీకరణ చేసే హక్కు రాష్ట్ర ప్రభుత్వానికి లేదన్నారు. ఎస్సీ వర్గీకరణ ద్వారా ఉద్యోగ నియమకాలు సక్రమంగా జరగడం లేదని వాపోయారు. నేతలు పాల్గొన్నారు.

బస్‌పాస్‌లను అందజేస్తున్న డీఎం ప్రకాశ్‌రావు

దివ్యాంగులకు రాయితీ బస్‌పాస్‌ల పంపిణీ

ముస్తాబాద్, అక్టోబర్ 5: మండలంలోని నామాపూర్ గ్రామంలోని దివ్యాంగులకు రాయితీ బస్సుపాస్‌లను పంపిణీ చేశారు. శనివారం సిరిసిల్ల డిపో మేనేజర్ ఏ ప్రకాశ్ రావు మాట్లాడుతూ దివ్యాంగుల కోసం ప్రభుత్వం 50 శాతం రాయితీ బస్సు పాస్‌లను ఇస్తోందని, దివ్యాంగులు వినియోగించుకోవాలని సూచించారు. ఆర్టీసీ బస్సుల్లోనే ప్రయాణం చేయాలని సంస్థ మనుగడకు తోడ్పడాలన్నారు. డిపో సూపర్‌వైజర్ రాంరెడ్డి, జీ మల్లేశం ఉన్నారు.

పుట్‌బాల్ పోటీలకు ఎంపిక

ఎల్లారెడ్డిపేట, అక్టోబర్ 5: వెంకటాపూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన కాయితి రోహిణి, గట్టెపల్లి వంశిక రాష్ట్రస్థాయి పుట్‌బాల్ పోటీలకు ఎంపికైనట్లు పీడీ రవికుమార్ శనివారం తెలిపారు. అక్టోబర్ 6 నుంచి 8వ తేదీ వరకు మెదక్‌లో జరిగే పోటీలో వీరు పాల్గొంటారన్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాణిక్యం, ఉపాధ్యాయులు విద్యార్థులను అభినందించారు.

వాగుపై పూర్తయిన తాత్కాలిక రోడ్డు

గంభీరావుపేట, అక్టోబర్ 5 : గంభీరావుపేట-లింగన్నపేట మానేరు వాగుపై కొట్టుకపోయిన తాత్కాలిక మట్టి రోడ్డు నిర్మాణ పనులు శనివారం పూర్తికాగా, కాంగ్రెస్ నేతలు రోడ్డును పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మండలాధ్యక్షుడు హమీద్, జిల్లా ఉపాధ్యక్షుడు తిరుపతి, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి హన్మాండ్లు, ఏఎంసీ వైస్ చైర్మన్ అంజిరెడ్డి, నేతలు రాజవీర్, రాంచంద్రారెడ్డి, లింగం తదితరులు ఉన్నారు.

వెంకటాస్వామికి ఘన నివాళి

సిరిసిల్ల రూరల్/కోనరావుపేట/చందుర్తి, అక్టోబర్ 5: మండల కేంద్రంలో మాజీ కేంద్ర మంత్రి గడ్డం (కాక)వెంకటస్వామి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. శనివారం రాజీవ్ చౌక్ వద్ద మాల మహానాడు మండల శాఖ ఆధ్వర్యం లో వెంకటస్వామి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మాల మహానాడు మండలాధ్యక్షుడు శ్రీనివాస్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు సత్యం, జిల్లా అధ్యక్షుడు రామచంద్రం, ఉపాధ్యక్షుడు కమలాకర్ అన్ని గ్రామాల అధ్యక్షులు, అనుబంధ సంఘాల నాయకులు వివిధ రాజకీయ పార్టీల నేతలు ఉన్నారు. కోనరావుపేట మండల పరిషత్ కార్యాలయంలో వెంకటాస్వామికి నివాళులర్పించారు. ఎంపీడీవో శ్రీనివాసమూర్తి, నేతలు పాల్గొన్నారు. తంగళ్లపల్లి ఎంపీడీవో కార్యాలయంలో వెంకటస్వామి జయంతి నిర్వహించగా, ఎంపీడీవో లక్ష్మీనారాయణ, సూపరింటెండెంట్ రమేశ్ ఉన్నారు.

సిరిసిల్ల రూరల్ : వెంకటస్వామి చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ఎంపీడీవో లక్ష్మీనారాయణ, సిబ్బంది

దుర్గామాత మండపాల్లో ప్రత్యేక పూజలు, అన్నదానాలు

వేములవాడ టౌన్, అక్టోబర్ 5 : దేవీ నవరాత్రోత్సవాల్లో భాగంగా పట్టణంలో వివిధ వీధుల్లో కొలువుదీరిన అమ్మవార్లకు శనివారం భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. సుభాష్‌నగర్‌లోని లెవన్‌ట్రైగర్స్ యూత్ ఆధ్వర్యంలో పంపరి వికాస్ దుర్గమ్మ కథను మండపం వద్ద చెప్పారు. గాంధీనగర్‌లోని అంజనీయూత్ ఆధ్వర్యంలో అమ్మవారి విగ్రహం, మార్కండేయనగర్, భవానీనగర్, సుభాష్‌నగర్, భగవంతరావ్ నగర్‌లోని అమ్మవారిమండపాల వద్ద భక్తులు మంగళహారతులతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సరిపల్లి నరేశ్, బుర్ర బాలరాజు,గంగిశెట్టి తదితరులు పాల్గొన్నారు.

కోనరావుపేట : బావుసాయిపేటలో దుర్గామాత వద్ద పూజలు చేస్తున్న మహిళలు

వేములవాడ టౌన్ : బుర్ర కథ చెప్పుతున్న వికాస్

ఇల్లంతకుంట: మండల కేంద్రంలోని దుర్గా మాత మండపం వద్ద గ్రామానికి చెందిన ఎర్రోజు సత్యం చారి, ఎర్రోజు గోపాల చారి ప్రజలకు అన్నదానం చేశారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని పూజలు చేశారు.

వేములవాడ టౌన్: పట్టణంలోని శంకరమఠంలో అర్చకులు ఉమేశ్, రాజేశ్ ఆధ్వర్యంలో ఘనంగా పూజలు నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమంలో అప్పాల కృష్ణచంద్ర , వెంకటేశ్, రమేశ్ పాల్గొన్నారు.

కోనరావుపేట: బావుసాయిపేట గ్రామంలో చైతన్య యూత్ ఆధ్వర్యంలో కొలువుదీరిన దుర్గా మాత వద్ద మహిళలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. మండప నిర్వహకులు అన్నదానం చేశారు.

ఆలయ నిర్మాణ పనుల పరిశీలన

ఆలయ నిర్మాణ పనులను పర్యవేక్షిస్తున్న సెస్ చైర్మన్ రామారావు

సిరిసిల్ల రూరల్, అక్టోబర్ 5 : తంగళ్లపల్లి మండలం కస్బెకట్కూర్ పరిధిలోని చింతల పల్లిలో పోచమ్మ ఆలయ నిర్మాణ పనులను సెస్ చైర్మన్ చిక్కాల రామారావు పరిశీలించారు. పనులు త్వరగా పూర్తి చేసి, ఆలయాన్ని ప్రారంభించుకోవాలని ఆకాంక్షించారు. ఆయన వెంట మాజీ వైస్ ఎంపీపీ జంగిటి అంజయ్య, మాజీ సర్పంచ్ లక్ష్మణ్, సాయి, ప్రశాంత్ యాదవ్ ఉన్నారు.

విద్యార్థుల ఇండ్లను సందర్శించిన ప్రిన్సిపాల్

సిరిసిల్ల రూరల్, అక్టోబర్ 5 : తంగళ్లపల్లిలోని తెలంగాణ గిరిజన మహిళా సంక్షేమ డీగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ రెహాన ఇప్ఫాత్ విద్యార్థునులు ఇండ్లను సందర్శించారు. గోపాలరావుపల్లెలోని విద్యార్థిని ఇంటికి వెళ్లి, వారి తల్లిదండ్రులతో మాట్లాడారు. గురుకుల కళాశాలలో నిర్వహిస్తున్న కార్యక్రమాలను వివరించారు. విద్యార్థుల కుటుంబ, ఆర్థిక పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. గురుకులంలో నిర్వహిస్తున్న ఇంపాక్ట్ మీటింగ్, భోజనం, భారత దర్శన్ తదితర అంశాలపై వివరించారు.

విద్యుత్ సరఫరాలో అంతరాయం

రుద్రంగి, అక్టోబర్ 5 : రుద్రంగి మండల కేంద్రంలో రోడ్ వైడెనింగ్ మెయింటెనెన్స్ కారణంగా ఆదివారం రుద్రంగిలో విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని సెస్ ఏఈ కుమారస్వామి శనివారం ప్రకటనలో తెలిపారు. 33/11 కేవీ సబ్‌స్టేషన్ మెయింటెనెన్స్ కారణంగా ఉదయం 10 నుంచి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందన్నారు. వినియోగదారులు సహకరించాలని సెస్ ఏఈ కుమారస్వామి శనివారం తెలిపారు.

ఎస్సీ వర్గీకరణ పోరాట సమితి సభ్యుల నిరసన

గంభీరావుపేట, అక్టోబర్ 5 : మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద శనివారం ఎస్సీ వర్గీకరణ పోరాట సమితి ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. ఎస్సీ వర్గీకరణ చెల్లదని సుప్రీం కోర్టులో కొందరు దళితులు వేసిన రివ్యూ పిటీషన్‌ను ఏకపక్షంగా కొట్టివేయడంపై పునరాలోచించాలని వారు భారత న్యాయస్థానాన్ని కోరారు. ఎస్సీ వర్గీకరణ పోరాట సమితి సభ్యులు గడ్డి హరీశ్, మల్యాల రాజవీర్, భిక్షపతి ఉన్నారు.

గ్రామీణ తాగునీటి సరపరా సహాయకులకు శిక్షణ పూర్తి

ధ్రువీకరణ పత్రాలు అందజేత

సిరిసిల్ల రూరల్, అక్టోబర్ 5 : తంగళ్లపల్లి మండల పరిషత్ కార్యాలయంలో గ్రామీణ తాగునీటి సరఫరా సహాయకలు నాలుగు రోజులు నిర్వహించిన శిక్షణ శనివారంతో ముగిసింది. ఈ సందర్భంగా బోర్‌వెల్ మెకానిజం, తాగునీటి నాణ్యత పరీక్షలు, పైప్‌లైన్ లీకేజీలు నిరోధించుట, గ్రామ పంచాయతీల్లో తాగునీటి నిర్వహణ, ఇతర అంశాలపై శిక్షణ అందించారు. శనివారం శిక్షణ ముగియడంతో సహాయకులకు ధ్రువీకరణ పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో లక్ష్మీనారాయణ, మిషన్ భగీరథ ఏఈశ్రావ్య, పర్యవేక్షకుడు రమేశ్, రాధాకృష్ణ ఉన్నారు.

ధ్రువీకరణ పత్రాలను అందజేస్తున్న ఎంపీడీవో లక్ష్మీనారాయణ

రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక

మునీర్

కోనరావుపేట, అక్టోబర్ 5: మండలంలోని నిజామాబాద్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన ఎండీ మునీర్ అనే క్రీడాకారుడు రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యాడు. మహబూబ్‌నగర్, గద్వాల్ నియోజకవర్గ స్థాయిలో జరిగే రాష్ట్ర స్థాయి క్రికెట్ పోటీల్లో పాల్గొంటారని తెలిపారు. మునీర్ రాష్ట్ర స్థాయి జట్టుకు ప్రాతినిధ్యం వహిస్తారని పేర్కొన్నారు. దీంతో మునీర్‌ను పలువురు క్రీడాకారులు, ఉపాధ్యాయులు అభినందించారు.

కేసులు ఎత్తివేయాలని అఖిలపక్షం నాయకుల ఆందోళన

చందుర్తి,అక్టోబర్ 5: మండల కేంద్రంతో పాటు తిమ్మాపూర్ గ్రామంలో లక్కీ డ్రా నిర్వహిస్తున్నారని దుర్గామాత మండప నిర్వాకులపై పోలీసులు కేసులు నమోదు చేయడంపై మండలంలోని అఖిలపక్ష నాయకులతో పాటు దుర్గామాత మండప నిర్వాకులు శనివారం చందుర్తి పోలీస్ స్టేషన్ ఎదుట ఆందోళన చేపట్టారు. మండలంలోని బీజేపీ, బీఆర్ఎస్, కాంగ్రెస్ నాయకులతో పాటు విశ్వ హిందూ పరిషత్, బజరంగ్ దళ్, చందుర్తి, రామన్నపేట, తిమ్మాపూర్,మల్యాల జోగాపూర్, లింగంపేట తదితర గ్రామాల్లోని దుర్గామాత మండపాల నిర్వహకులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి బియ్యం వితరణ

కోనరావుపేట, అక్టోబర్ 5 : మండలంలోని బావుసాయిపేటలో ఎనగందుల దేవయ్య ఇటీవల మృతిచెందగా బాధిత కుటుంబ సభ్యులను మండల శాలివాహన సంఘం అధ్యక్షుడు వంగపల్లి పరుశరాములు పరామర్శించారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబ సభ్యులకు 25 కిలోల బియ్యం అందజేశారు. ఇక్కడ ఉపాధ్యక్షుడు ఇద్దగిరి రవి, ప్రధాన కార్యదర్శి వంగపల్లి దేవరాజు, కోశాధికారి భూమలింగం, దుంపెటి ప్రధీప్ తదితరులు పాల్గొన్నారు.

క్రీడాకారులకు దుస్తులు అందజేత

క్రీడాకారులకు దుస్తులను అందజేస్తున్న భూంరెడ్డి

కోనరావుపేట, అక్టోబర్ 5 : మండలంలోని వెంక్రటావుపేట గ్రామంలో కేపీఎల్ క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించగా, క్రీడాకారులకు సింగిల్ విండో వైస్ చైర్మన్ అనుపాటి భూంరెడ్డి అందజేశారు. క్రీడాకారులు క్రీడాల్లో రాణించి ఉన్నత స్థానాలకు ఎదగాలని ఆకాంక్షించారు. స్థానిక నేతలు, క్రీడాకారులు పాల్గొన్నారు.

గర్భిణులపై వైద్యుల నిర్లక్ష్యం

సీపీఐ జిల్లా నాయకుడు రాములు

మాట్లాడుతున్న కడారి రాములు

వేములవాడ, అక్టోబర్ 5 : వేములవాడ ఏరియా దవాఖానలో గర్భిణులపై వైద్యులు నిర్లక్ష్యం చేస్తున్నారని సీపీఐ జిల్లా నాయకుడు కడారి రాములు ఆరోపించారు. శనివారం ఆయన వేములవాడ ఏరియా దవాఖాన వద్ద మాట్లాడుతూ పట్టణానికి చెందిన మహేశ్వరి గర్భిణీ నొప్పులతో దవాఖానకు రాగా, మూడు గంటల పాటు వైద్యులు పట్టించుకోలేదని ఆరోపించారు. చివరకు వైద్యులను నిలదీయగా సోమవారం శస్త్ర చికిత్స చేస్తామని చెప్పినట్లు పేర్కొన్నారు. ఈ విషయమే డాక్టర్ సూపరింటెండెంట్ పెంచలయ్యను వివరణ కోరగా, వైద్యురాలు శస్త్ర చికిత్స విభాగంలో ఉందని, తర్వాత వచ్చి చూసి వైద్య సేవలు అందించారని చెప్పారు. ఒకే రోజు వరుసగా మూడు ఆపరేషన్లు ఉండడంతో కొంత ఆలస్యమైందని తెలిపారు.

రాజన్న ఆలయంలో బతుకమ్మ సంబురాలు

రాజన్న ఆలయంలో బతుకమ్మ ఆడుతున్న మహిళలు

వేములవాడ టౌన్, అక్టోబర్ 5: తెలంగాణ ప్రాంత ఆడపడుచుల ఆత్మగౌరవానికి, సంస్కృతి,సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగ సంబురాలు శనివారం నాలుగో రోజు అంబరాన్నంటాయి. బతుకమ్మ సంబరాల కోసం వచ్చిన మహిళలతో రాజన్న ఆలయ పరిసరాలు కనుల పండువలా కనిపించాయి. మహిళలు తీరొక్కపూలతో బతుకమ్మలను అందంగా అలంకరించి బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో బంగారు బతుకమ్మ ఉయ్యాలో అంటూ బతుకమ్మల చుట్టూ తిరుగుతూ కోలాహలంగా పండుగను జరుపుకున్నారు.

మానవత్వం చాటిన పోలీస్

- మానేరువాగులో దూకి ఆత్మహత్య చేసుకోబోయిన మహిళ
- కాపాడిన డిస్టిక్ గార్డ్ కానిస్టేబుల్ దేవరాజు

తెలంగాణ చౌక్, అక్టోబర్ 5 : మానేరువాగులో దూకి ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన మహిళను సిరిసిల్ల పోలీసులు కాపాడి మానవత్వ చాటుకున్నారు. శనివారం సిరిసిల్ల పట్టణం అంబేద్కర్‌నగర్‌కు చెందిన సిరిగిరి లక్ష్మి (51) కుటుంబ కలహాలతో మనస్థాపం చెంది, తంగళ్లపల్లి-సిరిసిల్ల బ్రిడ్జి వద్ద మానేరు వాగులో దూకింది. అటుగా వెళ్తున్న డిస్టిక్ గార్డ్ కానిస్టేబుల్ దేవరాజు వెంటనే స్పందించి, వాగులోకి దూకి మహిళను సురక్షితంగా బయటకు తీసుకొచ్చాడు. అనంతరం సిరిసిల్ల టౌన్ పోలీస్‌స్టేషన్‌కు తీసుకొచ్చి కుటుంబసభ్యులకు సమాచారం అందజేశారు. సమయస్ఫూర్తితో మహిళను కాపాడిన కానిస్టేబుల్ దేవరాజును ఎస్పీ అఖిల్ మహాజన్ ప్రత్యేకంగా అభినందించారు.

మహిళను ఒడ్డుకు చేర్చుతున్న పోలీస్ కానిస్టేబుల్